రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఘనంగా సావిత్రిబాయి పూలె జయంతి



**దౌల్తాబాద్,జనవరి 3,ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే 195వ జన్మదినాన్ని పురస్కరించుకొనిపీఎం శ్రీ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల దౌల్తాబాద్‌లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంధర్భంగా ఉపాధ్యాయులు సాయిలుగౌడ్ మాట్లాడుతూ.. సావిత్రి బాయిపూలె బలహీన వర్గాల వారి కోసం,బాలికల విద్యాభ్యాసం కోసం కృషి చేసి,ప్రత్యేకంగా పాఠశాలలు స్థాపించి విద్యను అందించారని,ఆ కాలంలో గురుకులాలు స్థాపించి బాల బాలికలకు విద్యను అందజేశారని తెలిపారు.ఆధునిక భారతదేశ తొలి మహిళాఉపాధ్యాయురాలిగా పేరు పొందిన సావిత్రిబాయి పూలే గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకుతెలియజేశారు. పాఠశాల ఏపీసిచైర్మన్ మాసనిలక్ష్మి,మహిళా ఉపాధ్యాయుల శానమ్మ, నవ్యశ్రీ,అశ్విని, మౌనికలనుశాలువా, పూలమాలలతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులువెంకటయ్య,ఉపాధ్యాయులు రమేష్,వెంకటేషం,చంద్రశేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి



కొడంగల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ స్నే మెహ్రా

### ఎస్పీ స్నేహా మెహ్రా

**కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త**

వాహనాలు నడిపించే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడుపాలని జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్‌లో విద్యార్థులు,ఆటోడ్రైవర్‌లకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను అజాగ్రత్తగా నడుపడం వల్ల,నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి రోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో వాహనదారుడికి హెల్మెట్ లేకపోవడంతో 90శాతం మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు.జిల్లాలో 337 రోడ్డు ప్రమాదాలు జరిగితే సుమారు 200 మంది వరకు హెల్మెట్ లేకపోవడంతోనే చనిపోయారన్నారు.వాహనాలు నడిపే సమయంలో వేగంగా వెళ్ళటం,మద్యం సేవించి వాహనాలు నడుపడం,సెల్‌పోన్ చూస్తు వాహనాలు నడుపడం,18 సంవత్సరాలు నిండని (మైనర్‌లకు) వాహనాలు ఇవ్వడం వల్లనే ప్రమాదాలుజరుగుతూఎంతోమందిప్రాణాలుకోల్పోవడం జరుగుతుందన్నారు.అందుకోసం వాహనాల్లో ప్రయాణించే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ దృవపత్రాలను తప్పకుండా అందుబాటులో ఉంచుకోవా లన్నారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకుండా,నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు పట్టణంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులు పట్టణంలోని ప్రధాన రహదారిలో వేగం కన్న ప్రాణం మిన్న అంటూ ప్లేకార్డులతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు విద్యార్ధినిలతో జిల్లా కరచాలనంచేశారు అదనపు ఎస్పీ రాములునాయక్,డీఎస్పీశ్రీనివాస్,మోటర్‌వెహికిల్ ఇన్స్పిక్టర్ వీరేందర్‌నాయక్,అసిస్టేంట్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి,సీఐ శ్రీధర్‌రెడ్డి ఎస్సై జీవీ.సత్యనారాయణ పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 3, ప్రభాతవార్త**తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగ ఆమె చిత్రపటానికి జిల్లా అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలేజయంతి, జాతీయమహిళా ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని13మందిమహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభి.నందించారు. మహిళలకు విద్యను అందించటానికి విశేష కృషి చేసిన మహోనీయురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు అధికారులు కొనియాడారు. మహిళలకు, బాలికలకు విద్య ఆవశ్యకతను చాటిన మహోనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయకుమారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిసిడిఓ, పలువురు అధికారులు, జిల్లా స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

**కొత్తూరు,జనవరి 3, ప్రభాతవార్త;**

కొత్తూరు మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి భవనంలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తూరు మండల విద్యాశాఖాధికారి ఎస్.వెంకట్రాంరెడ్డి హాజరైసావిత్రిబాయిఫూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజంలో మహిళలకు విద్య అనే ఆయుధాన్ని అందించి సమానత్వానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల్లో సామాజిక స్పృహ, నైతిక విలువలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రిన్స్, సోలమన్ రాజ్, సంగీత, హేమలత ఎం.ఆర్.సి సిబ్బంది ఈశ్వర్, సి.ఆర్.పి కిరణ్ పాల్గొన్నారు.

## నల్ల వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి



**కీసర,జనవరి3,ప్రభాతవార్త:**మండల బిజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి నల్ల వెంకట్‌రెడ్డి తండ్రి నల్ల మల్లారెడ్డి ఇటీవలఅకాలమరణం చెందారు .విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ శనివారం తన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నల్ల వెంకట్‌రెడ్డి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి,మండల అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన నాగరాజు,నాయకులు చంద్ర వెూళి,ఆంజనేయులు,చిక్కుడు సత్యనారాయణ,సందీప్ పాల్గొన్నారు.

### పరిగి మున్సిపల్ టీచర్స్ కాలనీలో
## సిసి రోడ్డు ప్రారంభం

పరిగి జనవరి 3 ప్రభాతవార్త

పరిగి మున్సిపల్ టీచర్స్ కాలనీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే నిధులు ఏడు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ...పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో టీచర్స్ కాలనీలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దానిలో భాగంగా సిసి రోడ్డును ప్రారంభించడం జరుగుతుంది అదేవిధంగా గతంలో కూడా కిరణ్ కుమార్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు ఐదు కోట్ల రూపాయలతో టీచర్స్ కాలనీలో ఎన్నో అభివృద్ధి పనులు చేపించడం జరిగిందన్నారు. ముమ్ముందు కూడా మిగిలిన రోడ్లను కూడా ఎమ్మెల్యే గారి కృషితో పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, సీనియర్ నాయకులు బి బాబయ్య, హనుమంతు ముదిరాజ్, చిన్న నరసింహులు, మైపాల్, ఎర్రగడ్డ పల్లి గోపాల్, సత్యనారాయణ, రామ్ చందర్, సుల్తాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రగడ్డ పల్లి జగన్, సాగర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో రాజుకున్న అసమ్మతి సెగలు

**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అదిష్టానంకు ఫిర్యాదులు.. అసమ్మతివాదుల రహస్య సమావేశాలు**



గౌరారంలో అసమ్మతివాదులు నిర్వహించిన సమావేశం

**కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగలు రగులుతున్నాయి.మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఒంటెత్తు పోకడలపై విసుగెత్తుతున్న అసమ్మతి వాదులు రహస్య భేటీలతో వ్యూహాలు రచిస్తున్నారు.ఏకంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను ఇటీవలేకలిసిఫిర్యాదు చేసినట్లు సమాచారం.అంతేగాక శనివారం దుద్యాల మండలంలోని గౌరారంలోని ఓ ఫాంహౌస్‌లో అసమ్మతి వాదులు రహస్య సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గికి చెందిన నారాయణపేట్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మేన్ శ్యాసం రామకృష్ణ,కోస్గీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మేన్ వీరారెడ్డి,మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ.సలీం,దౌల్తాబాద్‌కు చెందిన నరోత్తంరెడ్డితో పాటు దుద్యాల మండల పార్టీ అద్యక్షులు చాంద్‌పాష,కోస్గీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు హజరైనట్లు తెలుస్తుంది.ఈ రహస్య భేటీలో కొడంగల్ ఇంచార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే పట్నంను తొలగించాలని ముక్త కంఠంతో డిమాండ్ చేయడం విశేషం.కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఉనికి అంతంత మాత్రంగానే ఉండడంతోనే ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న ఆ పార్టీ పరిస్థితి దీనంగా మారుతుంది.ఓ పక్క రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని కొడంగల్‌లో ఓడిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ శపథం చేస్తున్న క్రమంలో స్థానికంగా మాత్రం ఆ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని చెప్పవచ్చు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే పట్నం ఒంటెత్తు పోకడలతో కొడంగల్ మండలంలోఒక్క సర్పంచ్ స్థానంకూడదక్కించుకోలేకపోయిందని అసమ్మతి వాదులు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో నాయకులను సంప్రదించకుండానే అభ్యర్ధుల ఎంపిక చేయడంతోనే పరిస్థితిఇలామారిందిన,కనీసం సీనియర్ నాయకులను సంప్రదించి అభ్యర్ధులను ఎంపిక చేసి ఉంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులు గెలుపొందేవారని పేర్కొంటున్నారు. పట్నం ఏకపక్ష తీరుతోనే కొడంగల్ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ సంఖ్యలోఅభ్యర్ధులుగెలువలేకపోయారని అసమ్మతివాదులుమాజీ ఎమ్మెల్యేపై మండిపడుతున్నారు.పట్నం ఇలాగే వ్యవహరిస్తే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి కనుమరుగైయ్యే ప్రమాద ముందని అసమ్మతి వాదులు పేర్కొంటున్నారు. అధిష్ఠానం ఇప్పటికైనా కలుగజేసుకొని పరిస్థితిని చక్కబెడితే బీఆర్ఎస్ పార్టీ ఉనికి చాటుతుందని,లేని పక్షంలో పార్టీ మనుగడ కష్టమేనని రాజకీయ విశ్లేలకు అభిప్రాయ పడుతూన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్స్ ధరించాలి**
**మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి**
**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా ర్యాలీ**



**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించటం జరుగుతుందని, ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగ హెల్మెట్స్‌ను ధరించాలని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తూంకుంటలో తేజ డిగ్రీ కళాశాల విద్యార్థులకు హెల్మెట్స్ ప్రాధాన్యతపై అవగాహన సంబంధిత అధికారులు కల్పించారు. హెల్మెట్స్ ధరించండి–ప్రాణాలు కాపాడుకోండి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని, ట్రాఫిక్ నియమాలు పాటించాలంటూ నినాదాలు చేస్తూ అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేశారు.

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

ప్రమాదాల ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని అన్నారు. రోడ్డు ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. రోడ్డు సిగ్నల్స్ పాటించాలని, కారు ఇతర వాహనాలు నడిపే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన రోడ్డు హత్రత నియమాలను ప్రతి పౌరుడు వాహనదారులు బాధ్యతగా పాటించాలని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల ఆదేశాల మేరకు తూంకుంట ప్రాంతంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించటం వల్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంవిఐ కిరణ్‌కుమార్, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, అల్వాల్ సొసైటీ డైరక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, సాయితేజ కాలేజ్ ఇన్‌చార్జి రవి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నె బిక్షపతి, టిఆర్ రవీందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలకుర్తి భానుచందర్, కత్త భరత్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలి

**మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి డిమాండ్**

**చేవెళ్ల, జనవరి 3, ప్రభాతవార్త**



ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రజలకు పరిపాలననుఅందించేందుకు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేవెళ్లను నూతనంగా మున్సిపల్‌గా ఏర్పాటు చేసిందని,చేవెళ్లమున్సివల్‌కమీషనర్‌లాగా వ్యవహరించడంలేదని, వసూళ్ల కమీషనర్‌గా వ్యవహరిస్తున్నారని మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్బంగా మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డితమ గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించేందుకు విళ్లితే మీరు ఇచ్చిన పిర్యాదులను తీసుకోను ఎవరికి చెప్పుకుంటారోచెప్పుకోండంటూ దురుసుగా సమాదానం చెప్పతున్నారన్నారు. సమస్యలను వినని, సమస్యలను పరిష్కరించిన అధికారి మాకువద్దంటూ, వెంటనే సంబందిత కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.కార్యాలయంలో పనులు జరుగాలంటే ముడుపులు అడుగుతారు కాని సమస్యలను వినాలంటే ముడుపులు అడుగుతున్న కమీషనర్ చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలోనే దర్శనమిస్తారన్నారు. పిర్యాదులను స్వీకరించని కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.పరిపాలనపై అవగాహనలేని కమీషనర్‌నువెంటనే బదిలీ చేయాలన్నారు. మల్కాపూర్ గ్రామంలో మొత్తం 2160 ఓటర్లు ఉన్నారని, తమ గ్రామంను నాలుగవ వార్డుగా ఏర్పాటు చేసి 1580 మంది ఓటర్లను చేర్చారని, మిగిలిన 580 ఓట్లను చేవెళ్ల గ్రామంలోని 12వ వార్డులో గల 1533 ఓట్లకు కలిపి మొత్తం 2113 ఓట్లుగా చేర్చారన్నారు.చేవెళ్ల మున్సిపల్‌లోని 12 గ్రామాలల్లో మొత్తం 17 వార్డులల్లో సుమారు 1300–1400 ఓట్లతో మాత్రమేవార్డులను విభజించారు. మల్కాపూర్‌ను చేవెళ్లలో కలిపి 2113 ఓట్లతో 12వ వార్డుగా ఏర్పాటు చేశారు. మల్కాపూర్ గ్రామంలోని మిగిలి పోయిన ఓట్లను 5వ వార్డులో కలుపాలి లేదా తమ గ్రామంలోని మొత్తం 2160తో 4వ వార్డుగానే ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. మల్కాపూర్‌ను విభజించాలని చేవెళ్లకు చేందిన కొందరు నేతలతో ముడుపులు తీసుకుని మల్కాపూర్‌ను రెండు బాగాలుగా విడదీశారన్నారు. సమస్యలపై అవగాహన లేని కమీషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.తమ గ్రామంలోని ఓట్లను మెత్తం ఒకే వార్డులోకి మార్చకుంటే రానున్న ఎన్నికలను బహిష్కరిస్తామని, గ్రామంలోని ప్రజలు ఎవరు కూడా ఎన్నికల్లో పాల్గొనమన్నారు. కమీషనర్‌ను మార్చకుంటే పెద్దఎత్తున కార్యాలయం ముందు పెద్ద ఎత్తున దర్నా చేస్తామని హెచ్చరించారు. గ్రామస్తులు యాదిరెడ్డి,గోపాల్‌రెడ్డి,శివరాజ్,మల్లారెడ్డి,ఎ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో గందరగోళం

**తాండూరు, జనవరి 3, ప్రభాతవార్త** : వికారాబాద్ జిల్లా తాండూరులో మున్సిపల్ ఎన్నికల ఓటర్ల ముసాయిదా జాబితాలో గందరగోళం నెలకొంది. మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో ప్రతి వార్డులోను బోగస్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. వార్డులో జనాభా కంటే.. ఓటర్లే అధికంగా ఉండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అంతే కాకుండా మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించిన ముసాయిదా ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందంటూ పలువురు మండిపడుతున్నారు. ఒక వార్డులో ఓటర్లు మరో వార్డులో చేర్చడం జరిగిందని, అదేవిదంగా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారి పేర్లు కూడా మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితాలో ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల జాబితాలో డబుల్ ఓట్లు దర్శనమిస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ముసాయిదాలో డబుల్ ఓటర్లు, బోగస్ ఓటర్లను తొలగించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఓటర్ల ముసాయిదా జాబితాలో ఉన్న తప్పుల తడకపై పలువురు నేతలు అభ్యంతరం తెలుపుతూ శనివారం అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. మరోవైపు పట్టణంలోని 36 వార్డులకు సంబందించి ఓటరు జాబితాలో ఓటర్లకు సంబంధించిన ఫోటోలు ప్రచురించలేదని, దీనివల్ల వార్డులలో ఓటర్ల గుర్తింపుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయంటూ.. అసలు ఓటర్లు ఎవరో.. నకిలీ ఓటర్లు ఎవరో తెలియని పరిస్థితి ఏర్పడిందని.. ఓటర్లకు సంబంధించి ఫోటోలతో కూడిన జాబిత ప్రకటించాలని పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**ఆన్‌లైన్‌లో కనిపించని ఓటర్ల జాబితా..**

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ ఎన్నికలు సంబందించి రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితాలో ఓ వార్డుకు సంబంధించిన ఓటర్ల జాబితా కనిపించకపోవడం తీవ్ర దుమారం రేపుతుంది.. సాంకేతిక లోపమా.. లేక అధికారుల నిర్లక్ష్యమో తెలియని పరిస్థితి నెలకొంది. తాండూరు మున్సిపల్ పరిధిలో 36 వార్డులకు సంబందించి ఎన్నికల అధికారులు ఆన్‌లైన జాబితాలు విడుదల చేశారు. అయితే, పట్టణంలోని 1వ వార్డుకు సంబందించి జబితా ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో ఆ వార్డుకు సంబందించిన నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అధికారులు ప్రకటించిన జాబితాలోనే గందరగోళం ఏర్పడితే.. కింది స్థాయి అధికారులు తయారు చేస్తున్న ఓటర్ల జాబితాలో మరెన్ని తప్పులు దొర్లుతాయోనంటూ పలువురు పెదవివిరుస్తున్నారు.

## రాష్ట్రపతి నిలయంలో
### ఉద్యాన ఉత్సవ్‌కార్యక్రమం

**.రైతులు పెద్దసంఖ్యలో పాల్గొనాలి : ఏఒ రమేశ్**

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆదివారం ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమం జరుగుతుందని, దీనిలో శామీర్‌పేట మండల రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట మండలానికి సమీపంలో ఉన్న నగరంలోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఆదివారం ఉద్యానఉత్సవ్ కార్యక్రమం జరుగుతున్నందున రైతులు పాల్గొనాలని సూచించారు. ఉద్యాన పంటలకు సంబంధించి వివిధ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నందున వాటిని సందర్శించి ఉద్యాన పంటలలో అవలంభించవలసిన కొత్త సాంకేతిక పద్దతులపై అవగాహన పొందాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఇటీవలనే శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేసి ఐదు రోజుల పాటు బస చేసి తిరిగి వెళ్లిన సంగతి తెలిసిందే. గత నెలలోనే రాష్ట్రపతి రాక కోసం సంబంధిత అధికారులు రాష్ట్రపతి నిలయాన్ని ముస్తాబు చేసిన విషయం విధితమే. రైతులను ఆకట్టుకునే విధంగ రాష్ట్రపతి నిలయం ఉన్నందున దానిలోనే ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు

## ఆలయంలో ఇరుముడి కార్యక్రమం

**కొత్తూర్ జనవరి 3, ప్రభాతవార్త;**

కొత్తూరు మున్సిపాలిటీ కి చెందిన అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి స్వామితో పాటు గురుస్వామి గోపి స్వామి, కిషోర్ స్వామి, శేఖర్ గౌడ్ స్వామి, వంశీ గౌడ్ స్వామి, శ్రీకాంత్ స్వామి, చరణ్ స్వామి, అరుణ్ స్వాములు కలిసి శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం సంప్రదాయ బద్ధంగా ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప దర్శనానికియాత్రకు బయలుదేరారు.

## ఇంటర్ స్కూల్ బాలికల కబడ్డి టోర్నమెంట్ విజేత శ్లోకా స్కూల్



విద్యార్థినులకు మెమెంటో ట్రోఫీ అందచేసిన నిర్వాహకులు

**బేగంబజార్, జనవరి 3 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు, సావిత్రి జ్యోతిరావు పూలే సమాజ శ్రేయస్సు, చైతన్యం కోసం ఎంతో కృషి చేసినట్లు కుల్సుంపురా ఎస్.ఐ శ్వేతా అన్నారు. మహాత్మాజ్యోతి రావు పూలే యువ మంచ్, శోక్లా హైస్కూళ్ల సంయుక్త ఆద్వర్యంలో దేశంలోనే మొట్ట,మొదటి మహిళాఉపాధ్యాయురాలు సామాజికి ఉద్యమకారిణి సావిత్ర బాయిపూల్ 195 జయంతి ఉత్సవాలల్లో భాగంగా రెండు రోజుల పాటు ఇంటర్ స్కూల్ బాలికల కబడ్డి టోర్నమెంట్ పోటిలు నిర్వహించారు. జియాగూడలోని శ్లోకా స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన కబడ్డి పోటిలల్లో హైదరాబాద్ జిల్లాలోని 10 హైస్కూళ్లకు చెందిన బాలికల కబడ్డి క్రీడాకారుల జట్లు తరలి వచ్చి పోటిలలో పాల్గొన్నారు. శోక్లా స్కూల్ కబడ్డి జట్టు, కృష్ణవేణి కబడ్డి జట్టుపై విజయం సాధించారు. ఎస్.ఐ శ్వేతా, మహాత్మాజ్యోతిరావు పూలే యువమంచ్ అధ్యక్షులు కె.ఎమ్.గురుచరణ్‌లు విజేత జట్టుకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో శ్లోకా ప్రిన్సిపల్ ఎం. నాగేష్, రాష్ట్ర యువజన అధ్యక్షులు జి.నరేష్, పి. మహేందర్, ప్రతినిధులు వి.శివచరణ్, మాగి ప్రభాకర్, పిటి ఉపాధ్యాయులు సుక్పాల్‌సింగ్, విద్యార్థులు తదిరతరు లు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి తమ వంతు కృషి : ఎమ్మెల్యే


కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాదవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు

**యూసుఫ్‌గూడ, జనవరి3, ప్రభాతవార్త :** బస్తీల కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తగిన విధంగా నిధులు కేటాయించి అభివృద్ధిపనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం గాయిత్రినగర్ డివిజన్ నుంచి గాయిత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, సంజీవరెడ్డి, కాశీనాథ్ చారి, జితేందర్, శ్రీలత పాల్గొన్నారు.

## భూ సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరిస్తాం


కార్మికనగర్ భూ సమస్యలపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్‌ను కలిసి రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి.

**యూసుఫ్‌గూడ, జనవరి3, ప్రభాతవార్త :** ఎన్నో దశాబ్దాలుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్ కళ్యాణ్‌నగర్ సొసైటీ కార్మికనగర్ బస్తీ భూ వివాదం ఎధావిధిగానే ఉంది. పలు మార్లు గతంలో ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్ళినప్పటికి ఏమాత్రం పరిష్కారం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నేతృత్వంలో పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను బస్తీ వాసులతో కలిసి భూ వివాదాన్ని వివరించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యను పరిష్కరించి స్థానికులకు న్యాయం చేయాలని కమినర్‌కు విన్నవించారు. బాధితుల వినతులను స్వీకరించిన కమిషనర్ నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, వినోద్‌కుమార్ గౌడ్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** మన పరిసరాలు, మన ఇళ్లు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారానే ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు. శనివారం కాచిగూడలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్క్‌లో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కన్నా ఉమారమేష్ యాదవ్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలను శుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాద్యతగా వ్యవహరించాలని సూచించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటి మున్సిపల్ కమీషనర్ మారుతి దివాకర్, డిఈఈ రఘు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాతబస్తీ నుంచి మౌలాలీ వరకు షియా ముస్లింల ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, షీరత్–ఇ–జెహ్రారా కమిటీ ప్రతినిధులు

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో శనివారం హజ్రత్ అలీ జయంతి సందర్భంగా షీరత్–ఇ– జెహ్రారా కమిటి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర బిజెపి మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అలీజాకోట్ల వద్ద ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్రత్ అలీ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలీజాకోట్ల నుంచి ప్రారంభమైన ఊరేగింపు మీరాలంమండి, పురానీహవేలీ, దారుషిఫా, ఛాదర్‌ఘాట్, బర్కత్‌పుర, నల్లకుంట, తార్నాక ప్రాంతాలు మీదుగా మౌలాలీ పహాడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం షీరత్–ఇ–జెహ్రారా కమిటి చైర్మన్ అలీ రజా, మౌలానా సయ్యద్ లుఖ్మాన్ హుస్సేన్ మూస్వీ, సయ్యద్ అబ్బాస్‌అలీ, సయిద్, నవాబ్ అలీ పాల్గొన్నారు.


కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్ ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న ఉపాధ్యాయులు


సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయురాలు పార్వతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


దారుల్ ఉల్ ఉలూమ్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు


సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్


అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణంలో సావిత్రి భాయి పూలే జయంతి సభలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ కేసి రెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ


సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిసి, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ప్రతినిధులు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి ఇతర ఆచార్యులు, ఉద్యోగులు.


జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ మహనీయుల కూడలిలో ఉన్న సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తదితరులు.


సావిత్రీబాయి పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జీడిమెట్ల డిపో టీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు


సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ నేతలు శ్యాం, ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

## బంజారాల సమగ్రాభివృద్ధికి దేశ వ్యాప్తంగా 'బంజారా భారథ్ ప్రచార రథయాత్ర'


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్.రవీంద్రనాయక్

**సైఫాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** బంజారా గిరిజనుల సమగ్రాభివృద్ధి, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా త్వరలో 'బంజారా భారథ్ ప్రచార రథయాత్ర' నిర్వహిస్తున్నామని బంజారా భారత్ వ్యవస్థాపక ఛైర్మన్ మాజీ ఎంపి ఎస్.రవీంద్రనాయక్ తెలిపారు. బంజారా గిరిజనుల గుర్తింపు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాల ముగింపు సంబురాలు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లుకు సన్మానం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన నూతన సంవత్సరం బంజారా భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జున్ సాగర్ ముంపు తండాలు, గ్రామాలు నుంచి పునర్వాసం పొందిన ప్రజలకు ప్రస్తుతం గుంటూరు జిల్లాలో ఎదుర్కొంటున్న జీవన సమస్యలు పరిష్కారానికి సాగరహర కార్యక్రమం చేపడతామన్నారు. మైదాన ప్రాంతాల్లో అత్యధికంగా బంజారా గిరిజనులకు చట్ట సభలలో పోటి చేసేందుకు రిజర్వేషన్‌లు కల్పించాలని రిజర్వేషన్‌లు అదనంగా కేటాయించాలని, రాష్ట్రంలో పటిష్టంగా ఎస్టీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అండ్ కో దోచుకున్నదని ఈ అవినీతిపై సిఎం రేవంత్‌రెడ్డి సమగ్రంగా విచారణ జరిపి వారిని శిక్షించాలని, వారి ఆస్తులను జప్తు చేయాలని ఆయన కోరారు. ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత చేస్తున్న ఆరోపణలపైన కూడా సిఎం విచారణ జరపాలని, ఆమె అప్రూవల్‌గా మారి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

## స్టడీటూర్ పేరుతో కోట్లాదిరూపాయల ప్రజాధనం వృధా : నవతారెడ్డి

**శేరిలింగంపల్లి, జనవరి 3 పభాతవార్త** స్టడీటూర్లపేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు విహార యాత్రలు చేయటం దారుణమని బీఆర్‌ఎస్ శేరిలింగపల్లి నియోజక వర్గ నేత, చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్డు, డ్రైనేజీలు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బులతో విహార యాత్రలు చేయటం సిగ్గుచేటని ఆమె విరుచుకుపడ్డారు. జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం ఫిబ్రవరి 10వ తేదితో ముగుస్తుండటంతో జీహెచ్‌ఎంసీ స్టడీటూర్‌పేరుతో విహార యాత్రలను నిర్వహించటాన్ని మాజీ కార్పొరేటర్, బీఆర్‌ఎస్ నియోజక వర్గ నాయకురాలు బొబ్బ నవతారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల 35 రోజుల పదవీ కాలం ఉండగా స్టడీ టూర్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని, దానివల్ల ఉపయోగం ఏమిటని ఆమె ప్రశ్నించారు. స్టడీటూర్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుబారా చేస్తూ విహార యాత్రలు చేయటం సిగ్గుచేటన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో ఇలాంటి దుబారా ఖర్చులను అనుమతించలేదన్నారు. 35రోజుల్లో ముగిసే పదవీకాలంలో టూరు ముగించుకుని వచ్చి ప్రజలకు చేసేది ఏముందన్నారు.

ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న డబ్బుతో విహార యాత్రలు చేస్తూ, రోడ్డు, డ్రైనేజీలు లేక ఇబ్బందులకు గురవుతున్న ప్రజల సమస్యలను గాలికి వదలివేయటంపై బీఆర్‌ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని అపర్ణ హిల్‌పార్క్ వాసుల వినతి



మియాపూర్ సర్కిల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న అపర్ణహిల్‌పార్క్ వాసులు

**శేరిలింగంపల్లి, జనవరి 3 ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని అపర్ణ హిల్ పార్క్ రెసిడెన్సీ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మియాపూర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ శశిరేఖకు వినతి పత్రాన్ని అందజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ సర్కిల్‌లోని అపర్ణ హిల్ పార్క్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో తమ కాలనీలో రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అపర్ణ హిల్‌పార్ క్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కాలనీలను కలుపుతూ ఉన్న రోడ్డు నిర్మాణ పనులకు నిదులు కేటాయించినా, ఎమ్మెల్యే గాంధీ పనులు ప్రారంభించినప్పటికీ పనులు ఇప్పటి వరకు పూర్తికాకపోవడంపై కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మియాపూర్ సర్కిల్ కమిషనర్ శశిరేఖకు కాలనీ వాసులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. మియాపూర్ సర్కిల్‌లోని అపర్ణ హిల్‌పార్క్ నుంచి జనప్రియ కాలనీ వరకు గల పలు కాలనీల్లో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, గతంలో ఎమ్మెల్యే గాంధీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికి ఫలితం లేదని వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి తమ కాలనీలోని రోడ్ల పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## ఐఐఎంఆర్‌తో హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త** పోషకాల భద్రతను బలోపేతం చేయడం, స్థిరమైన ఆహార వ్యవస్థలను ప్రోత్సహించడమే లక్ష్యంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సహకారం ద్వారా పరిజ్ఞానం బదిలీ, వంటకాల అభివృద్ధి, శిక్షణా కార్యక్ర మాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆధారిత ఆహార కార్యక్రమాలను విస్తృతంగా ప్రోత్సహించనున్నారు. శనివారం కోకాపే ట్‌లోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు అక్షయ పాత్ర ఫౌండేషన్ (తెలంగాణ ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ, సి. తారా సత్యవతి డైరెక్టర్, ఐసీఏఆర్ కౌంతేయ దాస ప్రభుజీ తో పాటు ఆయా సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యగౌర చంద్ర దాస మాట్లాడుతూ...చిరుధాన్యాల ఆధారిత పోషకా హారాన్ని ప్రోత్సహించ డంలోఐఐఎంఆర్‌తో కలిసి పనిచే యడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. చిరుధాన్యాలు భారతీయ సంప్రదాయ ఆహార సంస్కృతిలో కీలక భాగమే కాకుండా, ఆరోగ్యం, స్థిరత్వం, ఆహార భద్రత వంటి నేటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యంత అవసరం. ఈ సహకారం ద్వారా మా ఆహార కార్యక్రమాల్లో చిరుధాన్యాలను వినూత్నంగా సమ్మిళితం చేసి సమాజా నికి మరింత మేలు చేకూర్చగలమని విశ్వసిస్తున్నాము" అని తెలిపారు. డా సి. తారా సత్యవతి మాట్లాడుతూ హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌తో సహకారం మిల్లెట్ పరిశోధనను విస్తృత స్థాయి సామా జిక ప్రయోజనాలుగా మార్చే దిశగా సమయోచితమైన, అర్థవంతమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్ 5కె ఫ్యామిలీ రన్ పోస్టర్ ఆవిష్కరణ



నిర్వాహకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు డీసీపీ హనుమంతరావు.

**జూబ్లీహిల్స్, జనవరి 3, ప్రభాతవార్తః** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్ కోసం 5కె ఫ్యామిలీ రన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఎక్సెలెన్షియా జూనియర్ కాలేజ్, ది క్వాంటమ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి అదనపు డీసీపీ జి. హనుమంతరావు ఆవిష్కరించారు. డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్ కోసం నిర్వహించే ఈ 5కె ఫ్యామిలీ రన్ కార్యక్రమం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జనవరి 11న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమం ఫిట్ హైదరాబాద్ – నీఁగి ఇండియా స్ఫూర్తితో నిర్వహించబడుతోందన్నారు. కార్యక్రమంలో ఎక్సెలెన్షియా జూనియర్ కళాశాల, క్వాంటమ్ స్కూల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లను సైబరాబాద్ కార్పొరేషన్‌లో ఉంచాలి

-ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరినప్పటినుండి నియోజకవర్గానికి నష్టాలే
-నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జీ పటోళ్ల కార్తీక్ రెడ్డి



**అత్తాపూర్ జనవరి3, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలిపే ప్రయత్నానని విరమించుకోవాలని, రాజేంద్రనగర్, శంషాబాద్‌లను సైబారాబాద్ కార్పొరేషన్‌లో కలపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం పటోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఐదు డివిజన్లు ఉండేవి అన్నారు. నేడు వాటి 17 డివిజన్లుగా విభజించారని తెలిపారు. ఈ నియోజక వర్గం మొత్తం కూడ సైబరాబాద్ పరిధిలో ఉండేదన్నారు. ప్రస్తుతం రాజేంద్రనగర్‌ను నూతనంగా ఏర్పాటు చేసిన వార్డుల విభజనతో కొత్త ఏర్పాడిన శంషాబాద్. రాజేంద్రనగర్ జోన్లను గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోకి తేవడం భాదకరమన్నారు. తద్వారా ఒక రాకీయ వర్గం వారికి కట్టబెట్టినట్లు అవుతుందని దీంతో రాజేంద్రనగర్ అభివృద్ధికి ఆటంకం ఏర్పడనుందన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెలే ప్రకాశ్ గౌడ్ కూడ ప్రభుత్వంతో చర్చించి ఆ రెండు జోన్లను సైబరాబాద్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ విభాగాన్ని కూడా సైబరాబాద్ పరిధిలోనే ఉండేలా ప్రకాశ్ గౌడ్ చర్యలు తీసుకోవాలన్నారు. బోర్ల విభజన, పోలీస్ విభాగాల విభజన అంతేకూడ ఒకే ప్రాంతంలోకి తేవడం వల్ల ఒకే చోట ఒకే అధికారితో సమస్యలను పరిష్కరించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అధికార పార్టీలోకి చేరారంటే నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగవంతం అవుతుందని అర్థం కాని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికారా పార్టీలో చేరినప్పటి నుంచి నియోజకవర్గానికి అనేక నష్టలు ఎదురైతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి దర్మారెడ్డి, మైలార్దేవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ ఆధ్యక్షుడు వెంకటేష్ కురుమ, నాయకులు సదాల వెంకటరెడ్డి, జీవన్ దాస్, కొత్తరాజశేఖర్ రెడ్డి, రాజేష్ యాదవ్, సూర్యం, దుర్గేష్, గుమ్మడి కుమార్, లక్ష్మిరాజ్, ఏర్వ సరిత, రావుల జంగయ్య, సదానంద్, జహీరుద్దీన్, రాముయాదవ్, ముక్రంఖాన్, మన్నె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జెహెచ్‌పిఎస్‌లో వీడ్కోలు వేడుక


జేహెచ్‌పీఎస్ ఫ్యాషన్ షోలో గెలుపొందిన విద్యార్థులు.

**జూబ్లీహిల్స్, జనవరి 3, ప్రభాతవార్తః** జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జేహెచ్‌పీఎస్)లో శనివారం పది, పన్నెండో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో 9, 11 తరగతి విద్యార్థులు పది, పన్నెండు తరగతులు ముగించుకున్న విద్యార్థుల కోసం వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. సీనియర్లు వారి భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫ్యాషన్ షోలో విద్యార్థులు వివిధ రకాల ఆకర్షణీయమైన దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అలరించారు. విద్యార్థులు విలువలకు కట్టుబడుతూ ముందుకు సాగాలని పాఠశాల డైరెక్టర్ ఎం. వరలక్ష్మి అన్నారు. పది, పన్నెండు తరగతులు ముగిసిన విద్యార్థులు మంచి దిశను ఎంచుకోవాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపల్ పి. కాంచనవల్లి సూచించారు. ఫ్యాషన్ షోలో భాగంగా మిస్టర్ జేహెచ్‌పీఎస్‌గా పదో తరగతికి చెందిన శ్రీకరసాయిమీనన్, 12 తరగతి నుండి దక్ష్ లునియా ఎంపికవ్వగా, మిస్ జేహెచ్‌పీఎస్‌గా పదో తరగతికి చెందిన చల్ల గ్రీష్మ, 12 తరగతి నుండి ఎం. జహ్మితలు ఎంపికయ్యా రు. కార్యక్రమంలో విద్యార్థులు వివిద కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో సంక్రాంతి రంగోలి పోటీలు

**చార్మినార్, జనవరి 3 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియంలో సంక్రాంతి రంగోళీ ముగ్గుల పోటీలను నిర్వహించనున్నామని సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్ డాక్టర్.ఆర్.బి.నాయక్ తెలిపారు. 12 నుంచి 20 సంవత్సరాలు వయస్సు గల మహిళలు ఒక గ్రూపు, 20 సంవత్సరాలు పై పడిన మహిళలు ఒక గ్రూపుగా రంగోళీ పోటీలను జరుపుతున్నామని ఆయన తెలియజేశారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రంగోళీ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నా మని, విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నామని ఆయన తెలిపారు.

## భక్తి ప్రపత్తులతో శివ ముక్కోటి పూజలు

**చాంద్రాయణగుట్ట, జనవరి 3 ప్రభాతవార్త :** ధనుర్మాసం, శివ ముక్కోటి పౌర్ణమిని పురస్కరించుకొని పాతబస్తీలోని శైవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాంద్రాయణగుట్ట కేశవగిరిపై వెలసిన చారిత్రక శ్రీ భ్రమరాంబదేవి సమేత శ్రీ చెన్నమల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కోటి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు అలంకరణ, అభిషేక పూజలు నిర్వహించారు. సమీప బస్తీలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకొని పూజించారు. ఛత్రినాక శివగంగానగర్ శ్రీ లక్ష్మణేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నేత కె.వెంకటేష్, ఆలయ చైర్మన్ మారెడ్డి దామోదర్‌రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొని శివలింగానికి పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## త్వరలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గం ప్రకటిస్తాం

**: డిసిసి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా**

**చార్మినార్, జనవరి 3 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ధరఖాస్తుల పరిశీలన అనంతరం త్వరలో హైదరాబాద్ జిల్లాకాంగ్రెస్ కమిటి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్‌సైపుల్లా తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గంలో పాతబస్తీలోని అన్ని వర్గాల వారికి తగిన ప్రాధాన్యతకల్పిస్తామని, ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలు పాతబస్తీలో ప్రభావం చూపుతున్నాయని ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణితో పాటు పలు పథకాలను పాతబస్తీలోని ప్రజలు డబ్బై శాతం వరకు లబ్దిపొందుతున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ పాతనగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా తెలియజేశారు.

## బోధన పరిశోధనలో కృత్రిమ మేధస్సుపై కార్యక్రమం


ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బోధన అభ్యాసం పై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న లెక్చరర్లు.

**బేగంపేట జనవరి 3, ప్రభాతవార్త** బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం, అంతర్గత నాణ్యత హామీ సెల్ సహకారంతో బోధన అభ్యాసం, పరిశోధనలో కృత్రిమ మేధస్సు అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ)ప్రొఫెసర్ డా.రామకృష్ణ యలమంచలి పాల్గొని బోధన, మూల్యాంకనం, పరిశోధన, నివేదిక రచన అకాడమిక్ కార్యకలాపాలలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని డా.టి.అన్నీషెరాన్, (ఐక్యూఏసీ కోఆర్డినేటర్) ప్రొఫెసర్ డా.ఎం.జె.ఎలియట్, డా.డి.సరిత లు ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోధనా సిబ్బందికి వారి నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని వక్తలు పేర్కొన్నారు.

## రహదారుల మళ్లింపులను పర్యవేక్షించిన బానుక నర్మధ



**కంటోన్మెంట్, జనవరి 3 ప్రభాతవార్త:** ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాల దృష్ట్యా రహదారుల మల్లింపుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేసిన రహదారులను రోడ్ల స్థితి గతులను శనివారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లను మర మ్మత్తులు చేపట్టేందుకు ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్‌ఎండీఏ అధికారులతో చర్చించి రోడ్ల మరమ్మత్తులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## మోతిమాతను దర్శించుకున్న ఎంపి శెట్కార్

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:**

మొగుడంపల్లి మండల పరిధిలోని ఉప్పరిపల్లి తండాలోని మోతిమాత ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాల్లో శనివారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చంద్రశేఖర్‌లు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎంపి, మాజీ మంత్రిలను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వరకు రోడ్డును వెడల్పు చేసేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ ఆలయకమిటి బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు, ఆలయకమిటి అధ్యక్షులు, కార్యదర్శి కేసుసింగ్‌రాథోడ్, పవన్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, డాక్టర్ అస్మా, రామలింగారెడ్డి, మక్సుద్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌రావుపవర్, వినయ్‌పవర్, నారాయణజాదవ్, తులసీరామ్‌రాథోడ్, పాండురాథోడ్ పాల్గొన్నారు.

**-జనసంద్రంగా మారిన జాతర...**

మోతిమాత జాతర ఉత్సవాలకు ఆలయ పరిసర గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల్లోని తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో జాతర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

**-ఎంవిఐ శంకర్‌నారాయణ**

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్క వాహనదారుడు తప్ప కుండా రోడ్డు నిబంధనలు పాటిస్తూ జిల్లాను ప్రమాదరహిత జిల్లా మార్చుకుందామని ఎంవిఐ శంకర్‌నారాయణ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ పెట్టుకొని డిటిఓ కార్యాలయం నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేములవాడ కామన్ రోడ్డు వద్ద హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధిస్తూ రోడ్డుభద్రతపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే స్కూల్ పిల్లలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ సిద్దిపేట పాత బస్టాండు చౌరస్తా నుంచి విక్టరీ టాకీస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులతో రహదారి భద్రత పై ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఏఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి, కానిస్టేబుల్ రవి, హోంగార్డు అష్రఫ్, వెంకటేష్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల ముఖాల్లో చిరునవ్వు చూడాలి

**-జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



ఆపరేషన్ స్మైల్ పోస్టల్ ఆవిష్కరిస్తున్న ఎస్పి

**మెదక్ టౌన్, జనవరి 3, ప్రభాతవార్త:**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి యజమానులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించి రక్షించడం, తప్పిపోయిన పిల్లలను వారి కుటుంబ సభ్యులకు చేర్చడం, అనాథపిల్లలకు పునరావాసం కల్పించడమే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రధానలక్ష్యమని తెలిపారు. బాలల ముఖాల్లో చిరునవ్వు చూడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 3, ప్రభాతవార్త:**

సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం భారతీయ మహిళా విద్యకు ఆద్యురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పుష్పగుచ్ఛం వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్‌లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వేణుగోపాల్, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోతిమాతను దర్శించుకున్న చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:**

మొగుడంపల్లి మండలంలోని ఉప్పరిపల్లి తండాలోని మోతిమాత ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాలను పురష్కరించుకుని శనివారం సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికిచేరుకున్న గిరిధర్ రెడ్డిని ఆలయకమిటి బాధ్యులు సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనం చేయించి శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, కిషన్ పవార్, పట్లోళ్ల నాగిరెడ్డి, పిపి గుండారెడ్డి, ధనసిరి మల్లికార్జున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చందర్ నాయక్, గోవింద్ నాయక్, ప్రేమ్ సింగ్ రాథోడ్, సుభాష్ యాదవ్, అశ్విన్ పాటిల్, మల్లికార్జున్, ఇమామ్ పటేల్, గౌసోద్దిన్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు నగదు ప్రోత్సాహక బహుమతి

**-బిఎస్‌పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న 11వ వార్డు మహిళలకు బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఒక్కొక్కరికి రూ 500 ప్రోత్సాహక బహుమతి అందిచనున్నట్లు ప్రకటించారు. తమవార్డుకు చెందిన 11 మంది మహిళలు ఈ పోటీలకు సంబందించి ప్రచారం నిర్వహించకపోవడమే తక్కువగా మంది మహిళలు పాల్గొన్నారన్నారు. మహిళలు చైతన్యవంతులై వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సమాయత్తం



సంగారెడ్డి లోని మున్సిపల్ కార్యాలయం

**సంగారెడ్డిమున్సిపాలిటీ, డిసెంబరు3 ప్రభాతవార్త:**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలనిర్వహణకు సంబంధించి ఎన్నికల యంత్రాంగం వేగంపెంచింది. గత పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో, నిబంధనల ప్రకారం కొత్త పాలకవర్గాల ఏర్పాటు అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్న లక్ష్యంతో అధికారులు కసరత్తు చేస్తున్నారు. అభ్యంతరాల స్వీకరణ, వార్డు విభజన, రిజర్వేషన్లపై విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్కు సంబంధించి అభ్యంతరాల స్వీకరణ చేపట్టి వాటిపై అభ్యంతరాలను పరిష్కరించి అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఈ నెల 10వ తేదీన తుది వార్డు జాబితాల వివరాలను ప్రభుత్వం ప్రకటించనుంది. ఈ ప్రకటనతో రాజకీయ పార్టీలకు స్పష్టత లభించనుండగా, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతం కానుంది.

**బ్యాలెట్ విధానము ద్వారానే ఎన్నికలు...**

ఈసారికూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు బదులు బ్యాలెట్ పద్ధతినే అనుసరించనున్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో ఓటింగ్ సౌలభ్యం, సిబ్బంది శిక్షణ, వ్యయభారం తగ్గింపు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ విధానానికే మొగ్గు చూపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, భద్రతా రవాణా విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నరు. జిల్లాలో 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 8మున్సిపాలిటీలు ఉండగా అదనంగా మరో నాలుగు మున్సిపాలిటీలను కొత్తగా ఏర్పాటు చేశారు. రిజర్వేషన్ల ఖరారుతో రాజకీయ నాయకుల భవితవ్యం మారనుంది. గత ఎన్నికలలో వచ్చిన వార్డులలో రిజర్వేషన్లు ఈసారి ఎన్నికలలో అవే రిజర్వేషన్లు ఉండకపోవచ్చునని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**అధికార యంత్రాంగం అప్రమత్తం...**

ఎన్నికలనిర్వహణలో ఎలాంటి అవాంఛనీయఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్‌శాఖల మధ్య సమన్వయంతో సమస్యాత్మక వార్డులు, గత ఎన్నికల్లో వివాదాస్పదంగా మారిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించారు.

**మారనున్న రాజకీయ సమీకరణలు...**

తుది జాబితాల ప్రకటన అనంతరం ప్రధాన రాజకీయపార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టిపెట్టనున్నాయి. అంతర్గత విభేదాలు, ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటం వల్ల కొన్నిచోట్ల బలమైన పోటీ నెలకొననుందని అంచనా. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రానున్న అసెంబ్లీ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు.

## హరీష్‌రావును కలిసిన సంతోష్‌రెడ్డి



హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆలేటి సంతోష్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

జగదేవ్‌పూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోష్‌రెడ్డి శనివారం మాజీ మంత్రి హరీష్‌రావును హైద్రాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## తీగుల్ పాలకవర్గాన్ని సన్మానించిన మాజీమంత్రి



తీగుల్ సర్పంచ్ రజిత పరశురాంను అభినందిస్తున్న హరీష్‌రావు

**జగదేవ్‌పూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

జగదేవ్‌పూర్ మండలపరిధిలోని తీగుల్‌గ్రామంలో నూతనంగా గెలుపొందిన బిఆర్ఎస్‌సర్పంచ్ కుడుదుల రజితపరశురాంతోపాటు పాలకవర్గాన్ని శనివారం మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు హైద్రాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ తీగుల్ మేజర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ సర్పంచ్ గెలుపొందడం అభినందనీయమని, మెజార్టీ వచ్చినందుకు సర్పంచ్ రజితపరశురాంను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి కోటయ్య, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుసూదనాచారి, వెంకట్‌గౌడ్, అశోక్, నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, ఈశ్వర్, ఐలయ్య, కరుణాకర్, సత్తయ్య, మహేష్, నిఖిల్‌రెడ్డి, బాలమణి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన శ్రీవాణి



రాష్ట్రస్థాయి క్రికెట్‌జట్టుకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్ విద్యార్థిని హాసిని ఈనెల 2 నుంచి 10 వరకు ఎపిలోని వైజాగ్‌లో నిర్వహించే అండర్-15 ఉమెన్స్ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైంది. హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ బి టీం తరపున హాసిని ప్రాతినిధ్యం వహిస్తుందని స్కూల్ డైరెక్టర్ సి.హెచ్.సత్యం తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకవచ్చిన హాసిని స్కూల్ డైరెక్టర్ సత్యం అభినందించారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో సైతం రాణించి మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

**-పాఠశాల 75 వసంతాల వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 3, ప్రభాతవార్త:**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యను అందుకుంటున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం జడ్పీహెచ్ఎస్‌లో ప్లాటినం జుబ్లీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేజి నుంచి పిజి వరకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందుకుంటున్నారన్నారు. ఇటీవల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు కాబోతోందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శరెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్పనగేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గోదావరి అంజిరెడ్డి, పరమేష్‌యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ హాస్టల్ ఇంచార్జి వార్డెన్‌గా సంతోష్

**సిర్గాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని షెడ్యూల్ కులాల (ఎస్సీ) వసతి గృహం వార్డెన్ కిషన్ నాయక్‌ను జిల్లా అధికారులు సస్పెన్షన్ చేయడంతో ఇంచార్జి వార్డెన్‌గా జి సంతోష్‌కు బాధ్యతలు అప్పగించారు. తడ్కల్ ఎస్సీ హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కు అదనపు బాధ్యతగా సిర్గాపూర్ వసతి గృహం బాధ్యతలు అప్పగించారు. శనివారం ఇంచార్జి వార్డెన్‌గా సంతోస్ ఎఎస్‌డబ్లుఓ చందా శ్రీనివాస్ సమక్షంలో సంతోష్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళియాదవ్**

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అభ్యర్థుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మురళి యాదవ్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సాపూర్‌లోని 15 వార్డుల్లో బిజెపి అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళియాదవ్‌తో పాటు బిజెపిఓ బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీకౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, మాజీకౌన్సిలర్ గోడ రాజేందర్, మాజీ కౌన్సిలర్ లతారమేష్‌యాదవ్, మాజీసర్పంచ్ హెచ్‌వి రమణ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా కోశాధి కారి ఆంజనేయులుగౌడ్, పట్టణ అధ్యక్షులు నీరుడు చంద్రయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నాగేష్‌గౌడ్, పట్టణ ప్రధానకార్యదర్శి బోర్వెల్ రాంరెడ్డి, నాయకులు మేఘరాజ్జే, వేందర్‌యాదవ్, రమేష్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివో బిల్డింగ్ కోసం సొంతభూమి దానం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**

మండలంలోని తోటపల్లి గ్రామంలో మహిళా సంఘాలకు సంబందించిన వివో బిల్డింగ్ నిర్మాణం చేసేందుకు అదే గ్రామానికి చెందిన జనగామ మురళీధర్‌రావు వారి సొంత భూమి ఒక గుంట పది పైసల భూమిని దానం చేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీచందులు తెలిపారు. ఈ సందర్భంగా తన సొంతభూమిని మహిళా భవనంకు దానం చేసిన ఆయనను సర్పంచ్ పాలకవర్గంతో పాటు మహిళలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# టెట్ పరీక్షాకేంద్రాలను సందర్శించిన కలెక్టర్



టెట్ పరీక్షా కేంద్రాలనుసందర్శించి అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:**

నర్సాపూర్ బివిఆర్‌ఐటి కళాశాలలో నిర్వహిస్తున్న టెట్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. ఈమేరకు నర్సా పూర్ బివిఆర్‌ఐటి కాలేజీలో టెట్ పరీక్షా కేంద్రాల ను సంబంధిత నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయ అర్హత పరీక్ష అబ్జర్వర్స్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని, జిల్లాలో 200 మంది అభ్యర్థులు టెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాగా నర్సాపూర్ లోని బివిఆర్‌ఐటి కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్ష నిర్వహించగా 200 మంది హాజరు కావాల్సి ఉండగా 95 మంది మాత్రమే హాజరయ్యారన్నారు వారిలో 65 మంది మొదటి పేపర్‌కు హాజరు కాలేదని, రెండవ పేపర్‌కు 40 మంది హాజరు కాలేదని ఆయన తెలిపారు.

ఈ టెట్ పరీక్ష శనివారం, ఆదివారం రెండు రోజులు జరగనుందని ఆయన వివరించారు. ఈ మేరకు జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. ఈసమయంలో కలెక్టర్ వెంట ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ పరీక్షా సిబ్బంది తదితరులున్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించిన వందేళ్ల త్యాగాలచరిత్ర కలిగిన పార్టీ సీపీఐ

**-జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**

దేశంలో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించిన వందేళ్ల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా సోషలిజమే ధ్యేయంగా సామాజిక న్యాయం లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీచరిత్రను దేశప్రజానీకానికి తెలియ జేయడానికి వందేళ్ల ఉత్సవాలను 18న ఖమ్మంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని బహిరంగ సభకు ప్రపంచ దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి ఛలో ఖమ్మంకు వేలాది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ప్రతినిధులు గడిపె మల్లేశం, కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్, జాగీర్ సత్యనారాయణ, దయానందరెడ్డి, ఎడల వనేష్, అందె అశోక్, కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్, రజిని, బన్సీలాల్, రూపేష్, కృష్ణ, రంగారెడినడ, రాజేశం, సంగెం మధు నరేష్, చంద్రం, బంక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి భక్తులే ముఖ్యం

**-దేవాదాయ, ధర్మాదాయశాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు**



స్వామివారి ప్రసాదం, శేషవస్త్రం అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఈవో వెంకటేష్‌ను ఆదేశించారు. దేవాలయాల అభివృద్ధికి భక్తులే ముఖ్యమని తెలిపారు. అనంతరం దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేష వస్త్రం వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఎఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, అకౌంటెంట్ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్‌లున్నారు.

## దేశసంరక్షణకే మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం



కేతకి ఆలయంలో శతరుద్రాభిషేకం పూజల దృశ్యం

**ఝరాసంగం, జనవరి 3, ప్రభాతవార్త:**

దక్షిన కాశీగా భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకిసంగమేశ్వర స్వామి ఆలయంలో జంగమ అర్చక సంక్షేమ పురోహిత సంఘం ఆధ్వర్యంలో అర్చకులు మమాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో బీచ్చంద సోమలింగ శివాచార్య స్వామిజి, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరాందనిగి మహరాజ్, స్వాములు వీరేశ్వర శివాచార్యలు ధనసిరి స్వామి, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ఆలయ ఈఓ శివరుద్రప్ప, సర్పంచ్ వినోద బాలరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, మాజీ చైర్మన్ వెంకటేశం గుప్తా, ఆలయ కమిటి ధర్మకర్తలు, మాజీ ధర్మకర్తలు రంజోల్ రాచయ్యస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు, తెలంగాణ జంగమ సమాజ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**చిన్నకోడూరు, జనవరి 3, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామ సర్పంచ్ మణెమ్మ, చంద్రశేఖర్, కత్తిస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువనాయకుడు వంగ రాజేశ్వర్‌రడెడ్డి పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దొంగతనానికి పాల్పడిన నేరస్థుడి అరెస్ట్

**-రూ.9.50 లక్షలు స్వాధీనం**



నేరస్థుని వివరాలు తెలుపుతున్న పోలీసులు

**గజ్వేల్ టౌన్, జనవరి 3, ప్రభాతవార్త:**

గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ శివారులో గల స్టీల్ ఫ్యాక్టరీలో గల ఆఫీసు తలుపులు పగులగొట్టి గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి పాల్పడ్డారని ఫ్యాక్టరీ యజమాని సుశీల్‌కుమార్ అగర్వాల్ గతనెల 22వ తేదీన గజ్వేల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గజ్వేల్ ఏసిపి నరసింహులు నేతృత్వంలో ఎస్‌హెచ్ఓ రవికుమార్, ఇన్‌స్పెక్టర్ చెట్టుకింది ముత్యంరాజు, టీమ్ సభ్యులు ఏఎస్ఐ యాదగిరి, నరేందర్, వెంకటేష్, రవి, సురేందర్ దివ్యలు పరిశోధన ప్రారంభించారు. ఇట్టి కేసులో నేరస్తుడు అయిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్‌కుమార్‌ను పట్టుకొని అతని వద్ద నుండి రూ.9.50లక్షల నగదుతో పాటు లక్షా 50వేల విలువైన ఐఫోన్‌ను స్వాధీనంచేసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

## సరాఫ్‌పల్లిలో ఇసుక నిల్వలు సీజ్



సరాఫ్‌పల్లి శివారులో ఇసుక నిల్వలను సీజ్ చేసిన దృశ్యం

**చౌటకూరు, జనవరి 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సరాఫ్‌పల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవిన్యూ అధికారులు శనివారం సీజ్ చేశారు. నెల రోజుల క్రితం కొందరు అక్రమార్కులు మంజీరనది నుంచి ఇసుకను ఒడ్డుకు చేర్చి నిల్వ చేసినట్లు తెలుసుకున్న రెవిన్యూ అధికారులు ఇసుక నిల్వలను సీజ్ చేశారు.



## ఎర్రవెల్లి గ్రామ ప్రజలను ఆదుకోండి

**సిఎం కు ఎంపి,ఎమ్మెల్యే వినతి**

**తలకొండపల్లి డిసెంబర్3,ప్రభాత వార్త:**
హైదరాబాదులోఎంపిమల్లరవి,ఎమ్మెల్యేకశిరెడ్డినారాయణరెడ్డిని నివాసంలో ఎర్రవెల్లి భూనిర్వాసితులు కలవడం జరిగినది.ఎర్రవల్లి గ్రామం ముంపునకు గురి కాకుండా చూడాలని గ్రామ ప్రజలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపి డాక్టర్ మల్లు రవితో కలిసి వినతిపత్రం అందజేశారు.

## సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**దౌల్తాబాద్,జనవరి 3,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో శనివారంరోజు గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్‌రెడ్డి మండల నాయకులతో కలిసి సైడ్ డ్రైనేజీ పనులను భూమిపూజచేసి ప్రారంభించారు.ఈసంధర్భంగావారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలనికోరారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఉపసర్పంచ్ వలిగిరి సావిత్రమ్మ,వార్డుమెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు సావిత్రిబాయి స్ఫూర్తి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ రాధిక**

**ఇబ్రహీంపట్నం, జనవరి3, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కమిటీ, అంతర్గత ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చూపిన మార్గం నేటి విద్యార్థినులకు స్ఫూర్తి అన్నారు.సావిత్రిబాయి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు విద్యతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాసాలు, పోస్టర్ మేకింగ్ పోటీలలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ సురేఖ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డాక్టర్ రచన సమన్వయం చేయగా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## పూలే జీవితాన్ని అందరూ ఆదర్శవంతంగా తీసుకోవాలి

**కీసర, జనవరి3,ప్రభాతవార్త:**
సివిత్రి బాయి పూలే జీవితాన్ని అందరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని పిఆర్‌టియు ఎంఎల్‌సి పింగలి శ్రీ పాల్‌రెడ్డి అన్నారు.శనివారం కీసరలో ఆమే 195జయంతి వేడుకల సందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త,ఉపాధ్యాయిని,రచయిత్రి సావిత్రి బాయిపూలేఅన్నారు.నిమ్మ జాతుల అభివృద్ధికి కృషి చేశారన్నారు.అందరూ మహిళలు సావిత్రి బాయి పూలేనే ఆదర్శంగా తీసుకుని విద్యపరంగా అభివృద్ధి చెందాలన్నారు. కుల,మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన పూలే తన భర్తతో కలిసి 1848లో పూనేలో మొదటి సారి బాలికల పాఠశాలను ప్రారంభించారిన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను సంఘ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, మండల అధ్యక్షులు చీర యాదగిరి,రాష్ట్ర బాధ్యులు వేదవతి, జిల్లా బాధ్యులు నౌషీర్,వంగేటి వెంకట్‌రెడ్డి,మండలబాధ్యులు శ్రీనివాస్, సుధాకర్,మహిళ ఉపాధ్యాయు రాలుమాధవి,ఇందిర,సావిత్రి, శశిరేఖ,కల్పన,రాధ, నవనీత, సీతా మహలక్ష్మీ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పూలే 195వ జయంతి వేడుకలు



**కేశంపేట జనవరి 3 ప్రభాతవార్త**
ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేశంపేటమండలపరిధిలోని మండలం కొండారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో చదువుల తల్లి వీరవనిత సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగాపాఠశాలలో పనిచేస్తున్న మహిళాఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటంలో సావిత్రిబాయి పూలే జీవిత ప్రస్తావన తెలియజేస్తూ, మహిళా ఉపాధ్యాయ లోకానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అని పేర్కొన్నారు. మండల టీఎస్ యుటిఎఫ్ గౌరవ సలహాదరుడు మల్లికార్జున్,మండలఉపాధ్యక్షుడువినీత్,సాంస్కృతికకన్వీనం తిరుపతమ్మ, కార్యదర్శిరవికుమార్,సోషల్‌మీడియాకన్వీ నర్‌శివకుమార్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి,రాజకుమార్,చెన్నప్ప,నుశీల,విజయలక్ష్మి, కవితతిరుపతమ్మ,పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## విజ్ఞానపు ఆశాజ్యోతీ సావిత్రాబాయి పూలే సర్పంచ్ శివశంకర్

**పూడూరు,జనవరి3,ప్రభాతవార్త:** విజ్ఞానపు ఆశాజ్యోతీ సావిత్రాబాయిపూలే అని గ్రామ సర్పంచ్ కె శివశంకర్,ప్రధానోపాధ్యాయులు మధు అన్నారు.సావిత్రీబాయిపూలే 195వ జయంతీ సందర్భంగా శనివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి మహిళా ప్రాముఖ్యత ఎంతో ఉందని,అలాంటి విద్యావంతురాలైన మహిళా ఉండడంవల్ల సమాజంఎంతగానోఅభివృద్ధిచెందుతుందని వివరించారు. జ్యోతీరావుపూల్యే అండతో విద్యను బోధించేందుకుముందుకువచ్చినమొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు.కార్యక్రమానికి సహకరించిన మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్‌నుఅభినందించారు.ఉపసర్పంచ్‌వ మహేందర్,ఉపాధ్యాయులువారీష్,అనూష,పంచాయతికార్యదర్శి వెంకట్‌రెడ్డి,నాయకులుపోచయ్య,మల్లయ్య,రాజు,శ్రీను ,అనీల్,పాల్గొన్నారు

## దాడిచేసిన 8 మందికి రిమాండ్

**పూడూరు, జనవరి 3, ప్రభాతవార్త :** పొలంవద్ద పనిచేస్తున్న వ్యక్తిపై కర్రలతో దాడిచేసిన 8మందిపై కేసునమోదుచేసి రిమాండుకు తరళించిన సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలంపరిధిలోని కంకల్ గ్రామానికి చెందిన పట్లోళ్ల నవీన్‌రెడ్డి తనసోదరులతోకలిసిశుక్రవారంతనపొలంవద్దపనిచేస్తున్నాడు. అదేసమయంలోఅదేగ్రామానికిచెందినచింతకిందియాదయ్య,శ్రీకాంత్, శ్రీనివాస్‌లు,మరికొందరితోకలిసికర్రలతోనవీన్‌రెడ్డిపై దాడీచేశారు.బాదితుడి పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు శనివారం కేసునమోదు చేసుకొని దాడీచేసిన 8మందిని అరెస్టుచేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త: కొండల్ రెడ్డి



**ఘట్‌కేసర్‌రూరల్, జనవరి3, ప్రభాతవార్త:** భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయు రాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సామాజిక శ్రేయస్సు కోసం కృషి చేయాలని మాజీ మున్సిపల్‌చైర్మన్ బి.కొండల్ రెడ్డి అన్నారు. పోచారండివిజన్ పరిధిలోని అన్నోజిగూడ జడ్పీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసినివాళు లర్పించారు. ఈసందర్భంగామహిళా ఉపాధ్యాయులను శాలువా కప్పిసత్కరించారు. భారత రాజ్యాంగంపుస్తకాన్నిబహూకరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకుతన వంతు సహకారంఎప్పుడూఉంటుందనిఅన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాప రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ల యాదయ్య, ఉపాధ్యాయులు రాందాస్‌గౌడ్, అనురాధ, భవాని, అమరేశ్వరి,పి. రాజు, పీఈటీవిజయ్ కుమారు విద్యార్థులు పాల్గొన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఘనంగా సావిత్రబాయి పూలే జయంతి సందర్భంగా పూలేచిత్రపటానికిపూల మాలవేసి నివాళు లర్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 6జయంతి వేడుకలు జరిగాయి. కళాశాల ఎస్‌వో ఈడీసీ ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా టీచర్‌గా పనిచేశారని అన్నారు మహిళా విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం న్యాయంకోసంచేసిన మహత్తరో నవలనుకొనియాడారు. ఇంజనీరింగ్ ఏఐ విభాగాధిపతి ప్రొఫెసర్ మల్లిఖార్జున్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 6 ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.బాలకృష్ణ, విభాగ కో ఆర్డినేటర్లు వంశీకృష్ణ, శంకర్, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి పూలే జయంతి

**కుల్కచర్ల, జనవరి 3 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యంరాక పూర్వమే దేశంలోని మహిళలకు అక్షరజ్ఞానాన్నిప్రసాదించినమహామేధావిఅక్షరసరస్వతి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్‌గడ్డం వెంకటయ్య అన్నారు.శనివారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలోసావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు.అనంతరంఆమెసేవలుకొనియాడరు.ఉపసర్పంచ్‌శాం మొగులయ్య, సీనియర్ నాయకులు నర్సింలు, జి.రమేష్, కె.శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముజాహిద్ పూర్ గ్రామంలో....

భారతదేశం తొలిమహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు, సర్పంచ్ చంద్రంభూపాల్ రావు అన్నారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

**కుల్కచర్ల గ్రామంలో...**

మండల కేంద్రంలోని అయా సంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే జయంతిసందర్భంగా ఆమే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ, మహిళలకు ఆదర్శప్రాయమని ఆమె అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. వివిధ సంఘల నాయకులు పాల్గొన్నారు.

కుసుమ సముద్రం గ్రామంలో...

విద్యార్థులు సావిత్రి బాయి పూలే అడుగు జాడల్లో పడవాలని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా విదార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి జనవరి 3,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళా టీచర్లకు సన్మానం చేశారు.

**తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతి**

మోహన్ రెడ్డి ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్ వార్డు మెంబర్లు పోతుగంటి కుమార్ పెరుమండ్ల మల్లేశ్వరి జంగయ్య ఇటమని వెంకటేష్ నాయిని లక్ష్మీకాంత్ పాఠశాల కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

**జిలేడుచౌదరి గూడలో..** జిల్లేడుచౌదరిగూడ మండలంలో శనివారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప,, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, మండల విద్యాధికారి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి, చౌదరిగూడ కాంప్లెక్స్ సునీత, పెద్దఎలకిచర్ల కిష్ణ, ప్రకాష్,పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు .



## పేద కుంటుంబాలకు అండగా ఉంటాం

**డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి**

**కుల్కచర్ల,జనవరి3 ప్రభాతవార్త:** పేద కుంటుంబాలకు అండగా ఉంటామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బోలుసాని భీంరెడ్డి అన్నారు. మండలపరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన ల్యాగల కిష్టమ్మ అకస్మాత్తుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న డిసిసి జిల్లా ఉపాధ్యక్షులుబోలుసానిభీంరెడ్డి అందు బాటులోలేకపోవడంతో తన అనుచరులు బ్లాక్‌బి అధ్యక్షులు కర్రెభరత్ కుమార్ ల్యాగల కిష్టమ్మకుటుంబాని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. మాజీ సర్పంచ్ బాలయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు కె.హనుమంతు, సీనియర్ నాయకులు లాలు,హనుమంతు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ ఆలయ గిరి ప్రదర్శన



ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్న భక్తులు

**కుల్కచర్ల,జనవరి 3 ప్రభాతవార్త :** బండ వెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదర్శనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. శనివారం పౌర్ణమి కావడంతో ఆలయ ఛైర్మన్ కొట్లమహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో రద్రహోమం నిహించారు. అనంతరం స్వామి వారికి ధూపదీప, నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 4గంటలకు వందలాది మంది భక్తులు గిరి ప్రదర్శన చేసి ఆలయంలో పూజల నిర్వహించారు.

## బ్రహ్మోత్సవాలకు, ఆహ్వాన పత్రిక అందజేత



**తలకొండపల్లి డిసెంబర్3,ప్రభాత వార్త:**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 9,10,11, తేదీలలో జరిగే శ్రీవేద్రాద్రి లక్ష్మీ మ్మ నరసింహ స్వామి బ్రహ్మోత్సవలకు కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జి .జైపాల్ యాదవ్ ,తలకొండపల్లి మాజీ జడ్.పి. టి.సి ఉప్పల వెంకటేష్‌కి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన వేద్రాద్రి లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ నెల9,10,11 ననిర్వహించే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరారు., ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి,మాజీ సింగల్‌విండోఛైర్మన్‌ఏ .అంజయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్‌లుబి.నర్సింలు, ఎం.ఎ. అజీజ్ నాయకులు ఎల్ మల్లేష్ వద్దేరాజు,పులిజాల విష్ణు,పాల్గొన్నారు.

# గిరిజనుల ఇళ్లపై అధికారుల దాష్టీకం,పేదల ఇళ్లు కూల్చివేత..

**మొయినాబాద్,జనవరి2,ప్రభాతవార్త :** అధికారుల అత్యుత్సాహంతో గిరిజనుల బ్రతుకులు రోడ్డున పడ్డాయి, బడాబాబుల ఇండ్లనువదిలి కేవలం మాపైనేదౌర్జన్యంగా ముందస్తు ఎలాంటి నోటీసులు మాకు ఇవ్వకుండా తెల్లవారక మునుపు మా ఇండ్ల పైకి జేసిబిలతో, పోలీసుల బలగంతో వచ్చి, మాకు ఎలాంటి అవకాశం ఇ్వకుండా మేము లక్షలు పోసికొన్న ఇళ్లను కూల్చివేసారంటు గిరిజన బాధితులు ఆవేధనవ్యక్తంచేశారు, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపలిటిలోని పెద్దమంగళారం సర్వేనెం :210,211, 212లో ఉన్నటువంటి పింకి ఎస్టేట్ అనే వెంచర్‌లో ఇండ్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న కొంతమంది ఇళ్లను మున్సిపల్ అధికారులు కూల్చివేసారు,వివరాల్లోకి వెలితే, పెద్దమంగళా రంలో 1986లో రాఘవేంద్ర హౌసింగ్ సోసైటి రైతులవద్దనుండి 16 ఎకరాల భూముని కొనుగోళ్ళు చేసి 150 ప్లాటు చేసి అమ్మకం చేసింది, అందులో సగం ప్లాట్లు అమ్మకం జరిపిన తరువాత, శ్రీనివాస్‌రాజు, సురేష్ రెడ్డి లకు రాఘవేంద్ర సోసైటి అదేభూమిని అగ్రిమెంట్ చేశారు. రాఘవేంద్రసోసైటి తిరిగి రిజిస్ట్రేషన్ చేయడంలేదని శ్రీనివాస్‌రాజు ,సురేష్‌రెడ్డిలు కోర్టును ఆశ్రహించారు ,2011లో వారికికోర్టు



ద్వారడిగ్రివచ్చింది, ఆతరువాతకూడ పింకిఎస్టేట్‌లో ప్లాట్లు కొనుగోళ్ళు అమ్మకాలుయదా విధిగా జరుగు తున్నాయి ఆదే వెంచర్‌లోవివిధ జిల్లాలకుచెందిన కొంతమందిగిరిజనులు,వారిస్వగ్రామాల్లో ఉన్నుంట భూములను అమ్మి 250 గజాల ప్లాట్‌లను 201 నుండికొనుగోలుచేశారు, ఒక్కరిని చూసిఒ క్కరుసామన్య మధ్యతరగతి వ్యక్తులుఇని అందులోనివాసం ఉంటున్నారు, జనవరి మొదటితారీఖున ఉదయం వారు లేవకమునుపే ఉదయం 5 గంటలకు పెద్ద ఎత్తున మున్సుపల్ అధికారులు, పోలీసులు, జెసిబిలతో వారి ఇళ్ల పైకి వచ్చి వారిని ఇండ్లలో నుండి బయటికి తోసి వారి ఇండ్లనుకూల్చివేతలు ప్రారంభించారు, అస్సలుఅక్కడఏమి జరుగు తుందనివారు కొలుకునేలోపే వారి ఇండ్లను నేలమట్టంచేశారు.పైసా పైసాపోగుచేసి ప్లాట్లు రిజిస్ట్రేషన్ ద్వారానే కొన్నామని, ఇన్నిఏళ్ల నుండి ఇల్లు కట్టుకుని జీవిస్తుంటే ఇప్పుడు మున్సిల్ అధికారులు వచ్చి నోటీస్ ఇవ్వకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండామాఇండ్లనుకూల్చివేయడమేంటని, ఇంట్లోసామగ్రి, చల్లని చలికి పసిపిల్లలను వేసుకొని రోడ్డున పడేసారు, ఇప్పుడు మాకు దిక్కెవరు, మా పిరిస్థితి ఏంటని, మేముఇప్పుడుఎక్కడకు వెల్లి తలదాచుకోవాలంటు,రోడ్డున పడి రోధిస్తున్నాంన లంబాడీలము కట్టుకున్న చిన్న చిన్న ఇండ్ల పైననే మున్సిపల్ అధికారులు జీవో 111క వెతిరేకంగా ఉందంటుఅత్యుత్సహాంతోకూల్చారని ఆరోపిస్తున్నారు.



రైతాప్ క్రికెట్ కు స్థల పరిశీలన చేస్తున్న నాయకులు

## క్రికెట్ టోర్నమెంట్ కు స్థల పరిశీలన

**తలకొండపల్లి డిసెంబర్ 3,ప్రభాత వార్త:**
తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా నిర్వహించబోతున్న తాలుకాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ లు స్థల పరిశీలన చేశారు.శనివారం నాడు తలకొండపల్లి మండలకేంద్రంలో క్రికెట్ నిర్వహిస్తున్న స్థలని పరిశీలించి నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాలూకా క్రికెట్కు మంచి స్పందన వస్తుందని వారు తెలిపారు..ఈ కర్క్రమములో వార్డ్ మెంబర్స్ ఇటమోని వెంకటేష్, జంగయ్య, కిషోర్, పాండు యాదవ్, నరసింహ, రమేష్,ఆంజనేయులు, బబ్లు, బాలరాజ్, తలకొండపల్లి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తాలూకా స్థాయిలో పెద్ద ఎత్తున స్పందన వస్తుందని వారికి తగిన సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**కుల్కచర్ల,జనవరి3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో ల్యాగల కిష్టమ్మ అకస్మాత్తుగా మృతి చెందింది గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు ల్యాగల కిష్టమ్మ కుటుంబాని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఉపసర్పంచ్ సంధ్య ప్రభాకర్‌గౌడ్, వార్డు సభ్యులునేష్, బుడ్డయ్య, చంద్రయ్య, బాలయ్య, వెంకటయ్య, హనుమంతు, బుగ్గయ్య, అనంతయ్య, మొగులయ్యలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం



**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల**

**ఆమనగల్లు,జనవరి3, ప్రభాతవార్త:**
పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ దేశానికి ఆదర్శంగా నిలిపిందని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. తెలంగాణ బాపూజీ కేసీఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి ని సమపాలల్లో నిర్వహించి రాష్ట్ర ప్రగతిని ఎంతో సాధించారని ఆయన పేర్కొన్నారు.శనివారంఆమనగల్లు పట్టణంలోని 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బస్తిబాట కార్యక్రమాన్నినిర్వహించింది.ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు పత్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ బట కార్యక్రమానికి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, మున్సిపాలిటీ గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో ముఖ్య అతిథి వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని గత పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధి తోపాటు పలు ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించినట్లు వెంకటేష్ ప్రజలకు వివరించారు. సీనియర్ నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ మెంబర్ సాయిలు, యూత్ వింగ్ అధ్యక్షులు వద్దే వెంకటేష్, వరికుప్పలగణేష్, జంతుకకిరణ్, ఎస్సీ సెల్అధ్యక్షులు లండం.యాదయ్య,వద్దెమోనిశివకుమార్,ఏనుముల.రమేష్, ఆంజనేయులు యాదవ్,పంతునాయక్, శ్రీకాంత్‌నాయక్,ముజాహిద్,సత్తార్ ,రాములు, అప్రోచ్, శంకర్‌నాయక్, శివ, లలితమ్మ, విమలతిలీది మ్మమాజీ డైరెక్టర్ రమేష్‌నాయక్, మహేష్‌నేత,గణేష్‌నాయక్,లండం. యాదగిరి, దేవేందర్, బిఆర్ఎస్ పార్టీనాయకులుకార్యకర్తలు,పెద్దలు పాల్గొన్నారు

## లైఫ్ గాడ్స్ గా పని చేస్తూ నేడు సర్పంచ్



సర్పంచ్ లింగమయ్యను సన్మానిస్తున్న జేకేఎంఆర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్

**ధారూరు, జనవరి 3, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టులో జేకేయంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోటింగ్ లో లైఫ్ గాడ్స్ గా పనిచేస్తూ వికారాబాద్ మండలం గొట్టిముకుల గ్రామానికిచెందిన సుద్దగళ్ళలింగమయ్య సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందాడు.దీంతోశనివారం కోటిపల్లి ప్రాజెక్టులో ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాములుశాలువాకప్పిసన్మానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా లైఫ్ గాడ్ గా పని చేస్తూ నేడు సర్పంచ్ కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్, బోటింగ్ లైఫ్ గాడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో సావిత్రిబాయికి నివాళి



**ధారూరు,జనవరి 3, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ,వర్గాలఅభ్యున్నతికోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఉప సర్పంచ్ ఏ ంగుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు వీరేందర్ రెడ్డి, కరోబర్ ఆనంద్, వార్డు సభ్యులు కవిత, రామకృష్ణ రెడ్డి, ఇబ్రహీం, మహేష్ గౌడ్, అబ్బాస్, మహేష్ పాల్గొన్నారు.